# ఎన్నారై విద్యార్థి ఆదర్శ్ కన్నుమూత



టెక్సాస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ మేరీ హార్డిన్ బేలార్ (యూఎంహెచ్‌బీ)లో గ్రాడ్యుయేషన్ విద్యార్థి 22 ఏళ్ల ఆదర్శ్ జాన్సన్ యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఒక కొలను శవంగా పడి ఉండగా కనుగొన్నారు. శనివారం 12వ తేదీరాత్రి ఆదర్శ్ మృతదేహాన్ని గుర్తించారు. ఆదర్శ్ రంగారెడ్డి జిల్లా తాండూరుకు చెందినవాడు. 2009 నుంచి యూఎంహెచ్‌బీలో మాస్టర్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ చదువుతున్నాడు. వచ్చే నెలలో డిగ్రీ పూర్తి కావాల్సి ఉంది. ఆదర్శ్‌కు తల్లిదండ్రులు జసింతా, డాన్ బాస్కో మరియు సోదరుడు ఉన్నారు.

బెన్‌టన్ పోలీసు శాఖ వారి ప్రకారం ఈ ప్రమాదంలో ఎలాంటి అనుమానాలు లేవని, అంత్యక్రియల నిమిత్తం ఆదర్శ్ మృతదేహాన్ని స్వదేశానికి పంపేందుకు తానా సకల ఏర్పాట్లు చేస్తోందని, మంగళ - బుధ వారాల్లోగా హైదరాబాదుకు చేరుస్తామని తానా ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ ప్రసాద్ తోటకూర తెలిపారు.

తానా టీం స్వచ్ఛసభ్యులు సుకుమార్ సెల్వం (అట్లాంటాలోని ఆదర్శ్ కజిన్), టెంపుల్ సిటీలో కమ్యూనిటీ లీడర్ డాక్టర్ వైవి రావు, తానా సౌత్‌వెస్ట్ రీజనల్ డైరక్టర్ మురళి వెన్నం,, తానా ట్రెజరర్ రాం యలమంచిలి లకు తానా కార్యదర్శి మోహన్ నన్నపనేని కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఆదర్శ్ మిత్రులు అజయ్, జగ్, నన్నీ కూడా వీరికి సహకరిస్తున్నారు.

తానా అధ్యక్షుడు జయరాం కోమటి జాన్సన్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.